ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 326

పేజీలు : 5 వెల రూ. 2/-

మంగళవారం
07 ఏప్రిల్ 2026

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

### యువతా మేలుకో అవకాశాలు అందిపుచ్చుకో..

కొలంబియా యూనివర్సిటీ 'ఫైర్ సైడ్ చాట్'లో కేటీఆర్ ఉద్బోధ




2 లో

# జిల్లాల హద్దుల మార్పుపై కమిషన్

- కేంద్ర ప్రభుత్వ గడువు ముగిశాక ఏర్పాటు
- జూన్ 2లోపు ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూమిపూజ
- డిసెంబరులో ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు చీరల పంపిణీ
- పిప్పిరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రూ.1,239 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

2 లో



# మాలోనే ఒక గూఢచారి

## - ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా :
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో ఒక గూఢచారి ఉన్నారని పేర్కొన్నారు. ఇరాన్‌లో కూలిపోయిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ పైలట్‌ను కాపాడేందుకు యూఎస్ సైన్యం భారీ ఆపరేషన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ వివరాలను గుర్తుతెలియని వ్యక్తి (గూఢచారి) లీక్ చేశారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

మిగతా 2లో..



# డిజిటల్ చెల్లింపుల వివరాల సేకరణకు కసరత్తు

- చట్టం తెచ్చే విషయమై అధ్యయనానికి సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ
- వినోద పన్ను వేసేందుకు స్థానిక సంస్థలకు అవకాశం కల్పించడంపై పరిశీలన
- నివేదికకు 60 రోజుల గడువు
- రియల్ టైం డేటా మార్పిడికి 'రెవ్ వన్' పోర్టల్ ఏర్పాటు
- పన్ను ఎగవేతను అడ్డుకొనేందుకు ప్రభుత్వ ప్రయత్నం

2 లో



# జిల్లాల హద్దుల మార్పుపై కమిషన్

ఆదిలాబాద్:
కేంద్ర ప్రభుత్వం 2027 మార్చి 31 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దులు మార్చవద్దని గడువు విధించిందని, అది ముగిసిన తర్వాత జ్యుడిషియల్ కమిషన్ వేసి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల పనులు ప్రారంభిస్తామన్నారు. సీఎల్పీనేతగా భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి మూడేళ్ల క్రితం ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను పురస్కరించుకొని 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు.. కానీ భేదాభిప్రాయాలు ఉండకూడదు. తెలంగాణ రాష్ట్రం అంటే రాజకీయ విలువలకు వేదిక. ఏది పడితే అది మాట్లాడితే పేదలకు అన్యాయం జరుగుతుంది. అభివృద్ధి ఆగిపోతుంది. అలా జరగకుండా ఉండాలనే మా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.

గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలకు శాసనసభ, బహిరంగసభల్లో మాట్లాడే అవకాశం దొరికేది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయదు. కాంగ్రెస్‌కు ఓట్లేసినవారు, వేయనివారనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రెండు పడక గదులు ఇళ్లు ప్రకటించి ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. నిర్మాణాలను బట్టి డబ్బులు ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్లకు రూ.5,400 కోట్లు చెల్లించాం.

పిప్పిరిలో నిర్వహించింది రాజకీయ సభ కాదు. అయినప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్‌కు మేలు చేసేలా రూ.1,239 కోట్ల వ్యయం చేసే పథకాల్లో కొన్నింటిని ప్రారంభించాం. మిగిలిన వాటికి శంకుస్థాపన చేశాం. ఎర్రబస్సు ఎరగని ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయాన్ని మంజూరు చేశాం. వీలైతే వచ్చే జూన్ 2లోపు భూమి పూజ చేస్తాం. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసేందుకు భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.



విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేశాం. భూసేకరణ పూర్తిచేశాక ప్రారంభోత్సవానికి వస్తా. నిర్మల్ జిల్లా ముథోల్‌లో మా పార్టీ ఎమ్మెల్యే లేనప్పటికీ సోమవారం ఉదయం భట్టి విక్రమార్క ఆలోచనతో వెంటనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు భూమి పూజ చేశాం. ఇది మా నిబద్ధత.

మట్టిలో మాణిక్యాలను వెలికితీసి సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా 'మత్తువదలరా.. మైదాన బాట పట్టరా' అనే స్ఫూర్తిదాయకమైన ఆలోచనతో ముందుకెళ్తున్నాం.

పిప్పిరి సభలో మహిళలకు రుణాల మంజూరు చెక్కు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎంపీ నగేశ్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, విజయరమణారావు, ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు

రెండునెలలకోసారి వస్తా.. ప్రాచీన సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ పాలకుల నిరాదరణతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనకబడిపోయింది. ఇంద్రవెల్లిలో ఆదివాసీ, దళిత, గిరిజన దండోరా సభ నిర్వహించటానికి నాకు, పీపుల్స్ మార్చ్ పేరిట పిప్పిరి నుంచి పాదయాత్ర చేపట్టడానికి భట్టివిక్రమార్కకు స్ఫూర్తిగా నిలిచిన ఈ జిల్లాను మర్చిపోం. ప్రతి రెండునెలలకోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వస్తా. వచ్చే శాసనసభ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వచ్చే డిసెంబరులో రాష్ట్రంలోని ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేస్తాం.

రాష్ట్రంలో మేం ఏ పని చేసినా కొంతమంది మారీచులు, మాయలేడిలా పనిచేసేవాళ్లు ఉన్నారు. అలాంటి వాళ్ల పాలన మళ్లీ రావాలని ఎవరూ కోరుకోరు. గత ప్రభుత్వ పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేశారు. ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసనసభకు రారు. లొల్లి పెట్టడం, యాగిచేయటం ఒక్కటే వాళ్ల విధానం. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సభకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధ్యక్షత వహించగా ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎంపీలు గోడం నగేశ్, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, వెడ్మ బొజ్జు, పాయల్ శంకర్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపుల వివరాల సేకరణకు కసరత్తు

హైదరాబాద్:
ప్రజలు డిజిటల్ విధానంలో చేసే చెల్లింపుల వివరాల సేకరణకు సంబంధించి చట్టం తెచ్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనానికి రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఈ మేరకు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదాయం పెంచుకునేందుకు డిజిటల్ చెల్లింపులకు సంబంధించిన డేటా సేకరించి.. సమాచారాన్ని కొంతకాలం నిల్వ(స్టోర్) చేసుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై ఈ కమిటీ అధ్యయనం చేయాలని ఆదేశించింది. 30 రోజుల్లో ప్రాథమిక.. 60 రోజుల్లో తుది నివేదికను సమర్పించాలని పేర్కొంది.

ప్రజలు ఏదైనా దుకాణాలు, వ్యాపార సంస్థలకు వెళ్లినప్పుడు పాయింట్ ఆఫ్ సేల్(పీఓఎస్) యంత్రంపై డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా.. లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం లేదా ఫోన్‌పే, గూగుల్ పే తదితర విధానాల్లో చెల్లింపులు విరివిగా చేస్తుంటారు. ఈ వివరాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అందితే వ్యాపార సంస్థల వాస్తవ ఆదాయం... వార్షిక టర్నోవర్ ఎంత? అవి చెల్లించిన జీఎస్టీ లేదా వ్యాట్ ఎంత అనేది పోల్చి చూడటానికి అవకాశం ఉంటుంది.

ఇలా రియల్ టైం డేటా అంతా ఎప్పటికప్పుడు సేకరించేందుకు 'రెవ్(రెవెన్యూ) వన్' పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. డిజిటల్ క్రయవిక్రయాల డేటా అంతా ఈ పోర్టల్‌లోకి వస్తే పన్ను వసూళ్లను సమీక్షించి ఎగవేతలను అడ్డుకోవచ్చని ప్రభుత్వ అంచనా.

వివిధ రకాల ప్రభుత్వ విభాగాలకు అందే వినియోగదారుల చెల్లింపుల వివరాలు కూడా 'రెవ్ వన్' పోర్టల్‌లోకి వస్తే వాటిని పోల్చి చూడటం ద్వారా పన్ను వసూళ్లు పెంచాలనేది లక్ష్యం. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలో ఆదాయపు పన్ను విభాగం.. బ్యాంకుల్లో లావాదేవీలను ఆన్‌లైన్‌లో పోల్చడం ద్వారా జీఎస్టీ ఎగవేసే వారిని గుర్తిస్తోంది.

ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వివరాలు సేకరించాలని భావిస్తోంది. న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా, చట్టాలకు లోబడి సమాచార మార్పిడి జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ పరిశీలించనుంది.

డేటా పరస్పర మార్పిడికి నిర్ణీత గడువులు ఉండేలా 'రెవ్ వన్' పోర్టల్‌కు అవసరమైన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను అభివృద్ధి చేసి ప్రారంభించేందుకు ఏం చేయాలో కూడా ఈ కమిటీ సూచించాలి.

వినోద పన్ను వేసేందుకు స్థానిక సంస్థలకు అవకాశం కల్పించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలి. ఇతర రాష్ట్రాల్లో దీనికోసం ఏం చేస్తున్నారో పరిశీలించి ప్రభుత్వానికి వివరించాలి.

కమిటీకి ఛైర్మన్‌గా సీఎస్, కన్వీనర్‌గా వాణిజ్య పన్నులశాఖ కార్యదర్శి, మున్సిపల్, రవాణా, రోడ్లు, భవనాలు, కార్మిక-ఉపాధి కల్పన, గనులు, ఆర్థిక, రిజిస్ట్రేషన్లు, న్యాయ, ఐటీశాఖల ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులను సభ్యులుగా నియమించింది.

# ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరుపై బీజేపీ అభ్యంతరం



## - రాజకీయ ద్వేషానికి నిదర్శనం
## - బండారి రాజిరెడ్డి పేరుపై బీజేపీ రాజకీయ దాడి
## - ప్రజా గౌరవాన్ని అవమానించే కుట్ర
## - వియస్ బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ఏ ఎం న్యూస్ ఓయూ :
ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరు పెట్టడాన్ని బీజేపీ వ్యతిరేకించడం అనేది కేవలం అభిప్రాయ భేదం కాదని, ఇది రాజకీయ ద్వేషం, కక్ష సాధింపు, ప్రజా భావాలపై ప్రత్యక్ష దాడి అని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ తీవ్రంగా విమర్శించారు.సీపీఐ ఉప్పల్ నియోజకవర్గసమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బోస్ ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బండారి రాజిరెడ్డి కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్‌గా, ఉప్పల్ నియోజకవర్గ మొదటి శాసనసభ్యుడిగా, సామాన్య ప్రజలతో మమేకమై పనిచేసిన సౌమ్య నాయకుడన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడి పేరును ఒక ప్రజా ప్రాజెక్టుకు ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడాన్ని కూడా బీజేపీ జీర్ణించుకోలేకపోవడం ఆ పార్టీ యొక్క అసలు స్వరూపాన్ని బహిర్గతం చేస్తోందన్నారు . బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలని, ప్రజల కోసం పనిచేసిన నాయకుడి పేరుపై ఎందుకు మీకు ఇంత ద్వేషం? అని వారు ప్రశ్నించారు. ఈ వ్యతిరేకత వెనుక మీ రాజకీయ అజెండా ఏమిటి? ప్రజల గౌరవాన్ని అవమానించడం ద్వారా మీరు ఏ ప్రయోజనం పొందాలనుకుంటున్నారు? ప్రజా సమస్యలపై స్పందించలేని బీజేపీ, ఇప్పుడు పేర్ల రాజకీయంతో ప్రజలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు . అభివృద్ధి, ఉపాధి, ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై విఫలమైన బీజేపీ నాయకత్వం, ఇప్పుడు చరిత్రను వక్రీకరించి, ప్రజా నాయకుల గౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తోందన్నారు.అదే విధంగా దక్షిణాది రాష్ట్రాలపై ఆర్థిక వివక్ష ద్వారా బీజేపీ ద్వంద్వ వైఖరి ఖండనీయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక వివక్ష సరికాదన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ఒక్క రూపాయి ఇస్తే తిరిగి ఏడు రూపాయలు ఇస్తున్న బీజేపీ, దక్షిణాది రాష్ట్రాలు ఒక్క రూపాయి ఇస్తే కేవలం నలభై పైసలు మాత్రమే తిరిగి ఇస్తున్న అన్యాయాన్ని ఎలా సమర్థించుకుంటుందన్నారు? ఇది సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమైన, ప్రాంతీయ అసమానతలను పెంచే ప్రమాదకర విధానమన్నారు . ఇలాంటి ఆర్థిక వివక్ష కొనసాగుతుండగానే, ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ వంటి ప్రాజెక్టులను పూర్తిగా కేంద్ర నిధులతోనే నిర్మిస్తున్నామని బీజేపీ చెప్పడం పూర్తిగా తప్పుదారి పట్టించే ప్రకటన అన్నారు . వాస్తవానికి భూసేకరణ వంటి భారీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని . ఈ నిజాలను దాచిపెట్టి "మేమే అన్నీ చేస్తున్నాం" అనే మేకపోతు గాంబీర్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న ఆర్థిక అన్యాయాన్ని వెంటనే ఆపాలని . కేంద్రం తన వైఖరిపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి బీజేపీనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్,ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నర్సింహా రావు, గిరిబాబు పాల్గొన్నారు.

# మాలోనే ఒక గూఢచారి

**అమెరికా :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో ఒక గూఢచారి ఉన్నారని పేర్కొన్నారు. ఇరాన్‌లో కూలిపోయిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ పైలట్‌ను కాపాడేందుకు యూఎస్ సైన్యం భారీ ఆపరేషన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ వివరాలను గుర్తుతెలియని వ్యక్తి (గూఢచారి) లీక్ చేశారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు.
యూఎస్ సైన్యం నిర్వహించిన ఆపరేషన్ గురించి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎఫ్-15ఈ విమానం కూలిన తర్వాత ఒక పైలట్‌ను అమెరికా బలగాలు రక్షించాయన్నారు. అయితే, రెండో పైలట్ కోసం బలగాలు ఇంకా గాలిస్తున్నాయని ఓ వార్తాసంస్థ రాసిన కథనంతో ఇరాన్‌కు ఆ విషయం తెలిసిందన్నారు. దీంతో ఆపరేషన్ క్లిష్టతరమైందన్నారు. ఈ వార్త రాసిన జర్నలిస్టుకు ఆ సమాచారం ఎక్కడినుంచి వచ్చిందో వెల్లడించాలన్నారు. లేదంటే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని హెచ్చరించారు. సమాచారం ఎవరిచ్చారో జర్నలిస్టు చెప్పకపోతే.. జైలుకి వెళ్లాల్సివస్తుందని బెదిరించారు. అయితే, ఆ జర్నలిస్టు పేరు గానీ.. ఆ వార్త సంస్థ పేరు గానీ ట్రంప్ బయటపెట్టలేదు.
లీక్‌కు కారణమైన వ్యక్తిని కనిపెట్టేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. వారు తమలోనే ఉన్నారని పేర్కొన్నారు. అమెరికా దళాలు రెండో పైలట్ కోసం గాలిస్తున్నాయని వార్త ప్రచురితమైన తర్వాతే.. ఇరాన్ అప్రమత్తమైందన్నారు. ఆ పైలట్‌ను పట్టుకున్నవారికి భారీగా బహుమతి అందజేస్తామని ఆ దేశం బహిరంగ ప్రకటన జారీ చేసిందన్నారు. దీంతో తమ సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందన్నారు. గూఢచర్యానికి పాల్పడిన వ్యక్తిని మానసిక రోగిగా ట్రంప్ అభివర్ణించారు. అతడిని కనిపెట్టితీరాలని.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయమని ట్రంప్ పేర్కొన్నారు.
ఆపరేషన్‌లో 155 విమానాలు.. ఎఫ్-15ఈ పైలట్‌ను రక్షించేందుకు నిర్వహించిన ఆపరేషన్ వివరాలను ట్రంప్ వెల్లడించారు. 155 విమానాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. వీటిల్లో నాలుగు బాంబర్లు, 64 ఫైటర్లు, 48 రీఫ్యూయలింగ్ విమానాలు, 13 రెస్క్యూ విమానాలు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.

# యువతా మేలుకో అవకాశాలు అందిపుచ్చుకో..

**హైదరాబాద్, ఏప్రిల్ 6 :**
భారతీయ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడొద్దు.. పారిశ్రామికవేత్తలు, అంత్రప్రెన్యూర్లుగా మారి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉద్బోధించారు. కొలంబియా యూనివర్సిటీలో ఫైర్ సైడ్ చాట్‌లో నిరుద్యోగం, స్టార్టప్‌ల స్థాపన, యువత, గెలుపోటములపై తన అభిప్రాయాలు పంచుకొన్నారు. కొలంబియా బిజినెస్ స్కూల్ 21వ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతిని క్లుప్తంగా వివరించారు. భారత ఆర్థిక గమనం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, వ్యవస్థాపకత, లైఫ్ సైన్సెస్, మారుతున్న ఉద్యోగాల శైలి, నాయకత్వ లక్షణాలు ఇతరత్రా అంశాలపై లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు.
దశాబ్దంలోనే అద్భుత ప్రగతి..
గడిచిన దశాబ్దకాలంలోనే భారతదేశం భౌతిక, సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ లాంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందే అందిపుచ్చుకున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఒక కీలక దశలో ఉన్నదని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను, వారి విధానాలను ఉన్నది ఉన్నట్టుగా కాపీ కొట్టే పరిస్థితి లేదని నొక్కిచెప్పారు. ఇలాంటి తరుణంలో మనం సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టంచేశారు.
పొంచి ఉన్న ఏఐ ముప్పు..
ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెనుమార్పులు తీసుకురాబోతున్నదని, సమీప భవిష్యత్‌లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. కొలువులకు ముప్పు వాటిల్లే అవకాశమున్నదని విశ్లేషించారు. తాజాగా ప్రతిష్ఠాత్మక ఒరాకిల్ సంస్థ పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు. ఏఐ మార్పులను తట్టుకొనేందుకు ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇప్పటికీ సిద్ధంకాలేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐ విప్లవాన్ని తట్టుకోవాలంటే కాలానుగుణంగా యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని హితబోధ చేశారు.
హైదరాబాద్ తరహాలో ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి
అంకుర సంస్థల ఏర్పాటుపై హైదరాబాద్‌ను ఒక ఉదాహరణగా చూపారు. ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఇంక్యుబేటర్లు, కో వర్కిం గ్ స్పేస్‌లు, మెంటార్ల ప్రోత్సాహంతోనే హైదరాబాద్ నుంచి అనేక యునికార్న్ సంస్థలు ఆవిర్భవించాయని వివరించారు. దేశవ్యాప్తంగా ఎస్టాబ్లిష్ పెరుగాలంటే కేవలం పథకాలు సరిపోవని అభిప్రాయపడ్డారు. పటిష్టమైన ఎకో సిస్టమ్ అవసరమన్నారు.చిన్న చిన్న విజయాలకే సంతృప్తి చెందొద్దు
భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాల్ అని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అవకాశాలు కల్పిస్తే సరిపోదని, సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారుచేయాలని అభిప్రాయపడ్డారు. మౌలిక సదుపాయాలు, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి అనేక రంగాల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్(పీపీపీ విధానం) ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని స్పష్టంచేశారు. యువత పెద్ద పెద్ద కలలు కనాలని, వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న విజయాలతో సంతృప్తి చెందవద్దని ఉద్బోధించారు. జీవితంలో ఓటమికి భయపడాల్సిన అవసరం లేదని, వైఫల్యం అనేది గెలుపు దిశగా సాగే ప్రయాణంలో ఒక భాగం మాత్రమేనని చెప్పారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యం, చొరవతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు, ప్రవాస భారతీయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్ వివిధ అంశాలపై చెప్పిన మాటలకు చప్పట్లతో సానుకూలంగా స్పందించారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి
## - నల్లా రాధాకృష్ణ

ఏ ఎం న్యూస్ ఓయూ :




20 ఏండ్ల క్రితం నిర్మించిన ఇంటికి అనుమతి లేదని సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులకు అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేసి,సుమారు 14 లక్షల ప్రాపర్టీ టాక్స్ ఎగ్గొట్టిన వారు కనబడటం లేదా అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకుడు నల్లా రాధాకృష్ణ మండిపడ్డారు. బాధితుడు టేకి రాజశేఖర్ కుటుంబ సభ్యులు,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాచారం లో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన భవనం ముందు పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 గజాల లోపు ఇల్లుకు పర్మిషన్ అవసరం లేదని మున్సిపల్ చట్టాలు చెబుతుంటె, 98 గజాలలో 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న మా సొంత ఇంటిని పర్మిషన్ లేదని నవంబర్ నెలలో సీజ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. ఈ ఇంట్లో హోటల్ నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నాం అని నేడు మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింధని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం మా పక్కనే ఉన్న వారు తమ ఇంటిపై పిర్యాదు చేయడంతో అధికారులు సీజ్ చేశారని, కానీ తమ పై పిర్యాదు చేసిన వారే పర్మిషన్ లేకుండా షెడ్డు నిర్మించి, 14 లక్షల ప్రాపర్టీ టాక్స్ ఎగ్గొట్టిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. నాచారం 62 సర్వే నంబర్ లో దామోదర్ రెడ్డి,కొండల్ రెడ్డిలకు లే అవుట్ ప్రకారం 416 గజాలు మాత్రమే కానీ నేడు 223 గజాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్నారని నిర్మాణం చేపట్టారని తెలిపారు. అక్రమ దారులపై జిహెచ్ఎంసి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టేకి జ్యోతి, డి. అనురాధ, డి.శ్రీను, కనుకుంట్ల విజయ్ కుమార్, గద్ద యుగంధర్, ఎండీ రజాక్, బూడిద గణేష్ గౌడ్, బంటు దేవ్ కుమార్, దామెర సతీష్, గుజ్జ రాజు, మల్కారీ అశోక్ బాబు, మునిగేటి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం జాతిపితగా గద్దర్‌ని డిక్లేర్ చేయాలి

## - గద్దర్ గళం సభ్యులు..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు :
ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ (గుమ్మడి విటల్ రావు)ను తెలంగాణ జాతిపితగా ప్రకటించుకున్నామని గద్దర్ గళం సభ్యులు సోమవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ (నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన) వాసుల అంగీకారంతో గద్దర్ సర్కిల్ వద్ద మీడియా సమక్షంలో ప్రకటన చేశారు. గద్దర్ గళం అధ్యక్షుడు మట్టి మేధావి కొల్లూరి అమృత సత్తయ్య, వక్త పసునూరి రవీందర్ (జనరల్ సెక్రెటరీ)లతో తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ సమక్షంలో ఉదయం నుండి సాయంత్రం వరకు తెలంగాణ జిల్లాలోని వివిధ కళాకారుల ప్రదర్శనతో, గద్దర్ గత చరిత్ర చెప్పే విషయాలను తెలుపుతూ, గద్దర్ కి తెలంగాణ జాతిపిత ఎందుకు ఇవ్వాలని అని చెప్పే అంశాల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని రసవత్తరంగా విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ గళం సభ్యులు ప్రముఖ మేధావులు సీనియర్ జర్నలిస్టులు, గద్దర్ అభిమానులు, తెల్లాపూర్ వాసులు, అందరూ కొల్లూరి భరత్ ఆహ్వానం మేరకు హాజరై వారి ప్రసంగంతో అక్కడ ఉన్న వారిని కట్టిపడేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచే ఐలయ్య, బివి రాజు ముఖ్యులు ఉండి కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ



గాన కోకిల విమలక్క, కొల్లూరి అమృత సత్తయ్య సతీమణి అమృత గద్దర్ కుమార్తె వెన్నెల, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సిపి రెడ్డి, జీలకర్ర శ్రీనివాస్, డాక్టర్ రవన్న, రవీందర్ పావని రవీందర్ (మాజీ కౌన్సిలర్), పిల్లి సుధాకర్ (మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షుడు ), రేలారే గంగా, అడ్వకేట్ నల్ల మాస కృష్ణ, తెలంగాణ శ్యాం, తెల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు వాజీద్, డాక్టర్ సుదర్శన్, అరుణ్ రెడ్డి మందాడి, శ్రీనివాస్, బిక్షపతి, సంగారెడ్డికి చెందిన సుధాకర్ రెడ్డి, బైరి రమేష్, ఏ భాస్కర్, శ్రీరాములు, వడ్డే నరసింహ, దివంగత బెల్లి లలిత కుమారుడు సూర్యప్రకాష్, అరుణ్ గౌడ్, బలరాం ముదిరాజ్, డోలక్ బాలరాజ్, పాండు, శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు. కొల్లూరి అమృత సత్తయ్య మాట్లాడుతూ తెల్లాపూర్ గ్రామ వాసులు అందరం కలిసి గద్దర్‌కి తెలంగాణ జాతిపిత ఇవ్వాలని చర్చ మీద చర్చించు కొని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నామని, అన్నారు. కంచే ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జాతిపితగా అక్టోబర్ ఆరో తారీకులోపు గద్దర్నీ డిక్లేర్ చేయాలని అన్నారు. బివి రాజు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అనేది ప్రజల మధ్య నుండి వచ్చే పదవిని, ఎవరి దయ దక్షిణాల మీద వచ్చేది కాదని, సభ కు వచ్చిన అందరితో తెలంగాణ జాతిపిత గద్దర్ అని చెప్పించి, తెలంగాణ జాతిపిత గద్దర్ అయిపోయాడు అని అన్నారు. కొల్లూరి భరత్ మాట్లాడుతూ అసెంబ్లీకి నడుచుకుంటూ వెళ్లి ఎవరికీ కాగితం ముక్క కూడా చూపియకుండా అసెంబ్లీలోకి అడుగు పెట్టిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. ప్రస్తుతం ఈ సభలో అందరి సమక్షంలో తెలంగాణ జాతిపితగా గద్దర్ ను ప్రకటించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం తన భుజాన వేసుకొని ఈ కార్యక్రమం విజయవంతంలో పాలుపంచుకున్నారు కొల్లూరి భరత్‌కి ముఖ్యుడు మంతపురం కమలాకర్. చివరగా వందలాది మంది వచ్చి ఈ సభలో పాల్గొని సభ చివరి వరకు కదలకుండా కూర్చుని ఆసక్తిగా విని ఉన్న దృశ్యం పటాన్చెరు రిపోర్టర్ కి కనపడింది.

### తన తమ్ముడి కుమారుడి వివాహానికి

## కేసీఆర్‌ని ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణారావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తన సోదరుని కుమారుని వివాహానికి రావాల్సిందిగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆహ్వానిస్తూ వివాహ పత్రికను కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సోమవారం అందజేశారు. ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ విప్ కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

### కూకట్పల్లిలోని ఫతేనగర్‌లో

## భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఫతేనగర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, ఫతేనగర్ బ్రిడ్జ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశాభివృద్ధి, సుశాసనం ప్రజాసేవ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న పార్టీ అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులు కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాదేశ్యాం, సురేష్, శివ, రవి, ఉషారాణి, వినీత్, దినేష్, బాలరాజ్, గోపాల్, దశరథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ ప్రజల మనసులు గెలుచుకుని

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీగా ఎదిగింది..

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



దేశంలో మంచి పాలన, పారదర్శకత, సమగ్రాభివృద్ధి కోసం ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గత నలభై ఆరు సంవత్సరాల్లో ప్రజల మనసులు గెలుచుకుని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీగా ఎదిగింద నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 46'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లిలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఆయన నివాసంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ పారదర్శకత, సమగ్రాభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ బిజెపి అన్నారు. పేదల సంక్షేమం, సామాన్యుల అభ్యున్నతి, జాతీయ భద్రత, యువతకు అవకాశాల కల్పన, మహిళా శక్తీకరణ-ఇవన్నీ బీజేపీ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యాలుగా చెప్పారు. పార్టీ పునాది స్థాయిలో శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త బీజేపీకి బలం అన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, తెలంగాణ అభివృద్ధి కోసం, పార్టీ సిద్ధాంతాలు సేవా భావంతో మరింత కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, నాగరాజు, శంకర్ రెడ్డి, దుర్గ ప్రసాద్, కృష్ణప్రియ, దినేష్, రమణారెడ్డి, విశాల్, క్రాంతి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సమతా మూర్తి జగ్జీవన్ రామ్

### - సయ్యద్ గౌస్ అలీ తార్నాక సిపిఐ కార్యదర్శి

ఏ ఎం న్యూస్ ఓయూ:



దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఆదివారం శాంతినగర్ లో ఘనంగా నిర్వహించారు. తార్నాక డివిజన్ సిపిఐ కార్యదర్శి సయ్యద్ గౌస్ నేతృత్వంలో పలువురు నాయకులు పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా ఉప ప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. దయాకర్, కృష్ణమూర్తి, రామచందర్, ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం

### - సేవ సంస్థ ఛైర్మెన్ రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి..

ఏ ఎం న్యూస్ ఓయూ:



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవ సంస్థ ఛైర్మెన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం హెచ్ ఎం టి నగర్ బస్టాప్ వద్ద చలివేంద్రాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవి నాయక్, బిజెపి అధికార ప్రతినిధి తాడూరీ శ్రీనివాస్ లు హాజరై చలివేంద్రాన్ని ప్రారంబించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం లో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సమాజ సేవే లక్ష్యంగా తమ సేవాసంస్థ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని రాగిరి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా నాయకులు మల్లెల నర్సింగ్ రావు, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అంపాల అనిత పద్మారెడ్డి , అభిషేక్ గౌడ్, విరూపాక్ష నవీన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి పాదం వెంకటేష్, రమేష్ గౌడ్, కె శ్రీనివాస్ యాదవ్, బాలు, భాస్కర్, కిషోర్, వెంకటేశ్వర్లు, వెంక టేష్, ఓ వెంకటేష్, నరసింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్, మహిళా నాయకురాలు వరలక్ష్మి,డింపుల్, కల్పన, జ్యోతి రెడ్డి , పలువురు బిజెపి నాయకులు మరియు అఖిల పార్టీ నాయ కులు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి ,భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి , మధుసూదన్ రెడ్డి, రాంబాబు, చారి, నాగరాజు, హరిబాబు పాల్గొన్నారు..

### సికింద్రాబాద్‌లో ఘనంగా

## బీజేపీ స్థాపన దినోత్సవం వేడుకలు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:



బీజేపీ స్థాపన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సీతాఫల్‌మండి గుడ్‌విల్ హోటల్‌వద్ద పార్టీ జెండాను ఘనంగా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ పట్ల తమ అంకితభావాన్ని వ్యక్తం చేస్తూ, దేశాభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. దేశభక్తి నినాదాలు, కాషాయ జెండా లతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచమాల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాగేశ్వర రెడ్డి, అంబాల రాజు, ప్రభు గుప్తా, ఆకారం రమేష్, కుమారస్వామి, నీలి శ్రీనివాస్, ముఠా గణేష్, శ్యామ్ సందీప్, అరవింద్, సతీష్ రాజ్, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

ఏ ఎం న్యూస్ ఓయూ:





మచ్చలేని నాయకుడిగా భారత దేశ రాజకీయాల్లో వెలుగొందిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని జయంతి ఉత్సవ నిర్వాహకులు ముత్యాల గీతా దయాకర్, కుమార్ షాను తెలిపారు. ఈ మేరకు ఆదివారం శాంతినగర్ యూత్ అసోసియేషన్, ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడు కలను సమత దివస్ పేరుతో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్,రమేష్, విజయ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. దేశ ఉప ప్రధానిగా దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు నేతలు కొనియాడారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిధులను ఘనంగా సత్కరించారు.

### ఫేస్ వన్(1)లో జెండాను ఎగరవేసిన

## కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు:



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటి ఇంటి పైన, వివిధ ప్రదేశాలలో పార్టీ జెండా ఎగరవేస్తూ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. విషయానికొస్తే సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ ( నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన) పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఫేస్ వన్(1) లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మనసున్న మనిషి మన్నె వెంకటేష్ ఆధ్వర్యంలో మెయిన్ గేటు వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసే కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఏం. రాజేందర్ రెడ్డి ( కిషన్ మోర్చా అధ్యక్షులు, మాజీ ఆర్మీ)తొ పాటు ప్రవీణ్ కుమార్ యాదవ్( జిల్లా కౌన్సిల్ మెంబర్), శంషాబాద్ రాజు( మాజీ కౌన్సిలర్ నాగులపల్లి, జిల్లా సెక్రెటరీ), ఆర్.కృష్ణ యాదవ్ (భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు), నరసింహ పాల్గొన్నారు. రాజేందర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి వందన గీతం పాడారు. జై బోలో భారతీయ జనతా పార్టీ, జై బోలో నరేంద్ర మోడీ అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. వెంకటేష్ వచ్చిన అతిథులందరి చేత మహనీయుల చిత్రపటం వద్ద కొబ్బరికాయ కొట్టిచ్చి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ తో పాటు విజయ్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు అంజలి, సునీత, శ్రీదేవి, మంజుల,నిర్మల ఝాన్సీ, దొండప్ప, ఆనంద్( మొదటి బ్లాకు), తో పాటు మహిళలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### భీమ్ పాల్ పరశురాంకి అవార్డు అందజేసిన

## అనిల్ కుమార్, పాల్గొన్న బాలాజీ గోస్వామి..

ఏ ఎం న్యూస్, ఖైరతాబాద్:



బీమ్ పాల్ పరుశరామ్ (వెంకటేశ్వర డివిజన్, గౌరీ శంకర్ నగర్,రోడ్ నెంబర్ 10 బంజారాహిల్స్) కి దళిత రత్న అవార్డు దక్కింది వివరాల్లోకెళ్తే డాక్టర్. బాబూ జగజీవన్ రామ్ డాక్టర్.బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహాలకు ప్రతి వారం వారం పూల హారం, దళితుల కార్పొరేషన్ ద్వారా లబ్ది చేకూరెలా, విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇప్పించడం సంఘ సభ్యుల అభ్యున్నతి కొరకు పాటుపడినారు. అటువంటి సేవలను నిర్వహించి సభ్యులను సంగటిత పరి చారు. వారి కృషికి ఫలితంగా డాక్టర్.బాబా జగజీవన్ రామ్,డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు తాలూకా.అనిల్ కుమార్ చేతులమీదగా దళిత రత్న అవార్డు గ్రహీత అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవారత్న బాలాజీ గోస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ గోస్వామి మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఇప్పించే దిశగా కృషిచేసి మంచి పేరు తెచ్చుకున్న భీమ్ పాల్ పరశురాం కి దళిత రత్న అవార్డు రావడం సభవేనని అన్నారు.

## దళితుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తా..

### - ముప్పిడి నవీన్ కుమార్

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:



అణగారిన వర్గాల అభ్యున్నతికి దళిత చైతన్య సంఘం వేదికగా నిలుస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ తెలిపారు. దళిత సమాజానికి బలమైన స్వరంగా నిలుస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో దళిత సమాజాన్ని చైతన్యపరచడం లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన దళితులకు అందాల్సిన హక్కులను సాధించేందుకు దళిత చైతన్య సంఘం కట్టుబడి ఉందన్నారు. స్వయంకృషితో ఎదిగి, నిస్వార్థంగా ప్రజాసేవలో కొనసాగుతున్న ఆయన సమాజంలో ఉన్న అసమానతలపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. ప్రజాసేవనే ధ్యేయంగా తీసుకుని విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై కృషి చేస్తున్న ఆయన, అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందుంటున్నారు. దళిత చైతన్యానికి ఊపిరి పోస్తూ బాధితుల గొంతుకగా ముందుకు సాగుతున్నారని అనుచరులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి మరింత సేవ చేయాలని, ప్రజాక్షేత్రంలో బలంగా ముందుకు సాగాలని ఆయనకు మద్దతుదారులు ఆకాంక్షిస్తున్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పూసాల బ్రహ్మాచారి, గొరిగే కృష్ణ శుభాకాంక్షలు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులుగా నియమితులైన ఉప్పల్ నియోజకవర్గం సీనియర్‌నాయకులు పూసాల బ్రహ్మాచారి, గొరిగే కృష్ణని మర్యాదపూర్వకంగా కలసి వారికి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, శ్రీనివాస శర్మ, మహంకాళి లక్ష్మణ్,హౌసింగ్ బోర్డ్ డివిజన్ ప్రెసిడెంట్ రాంప్రదీప్, దేవేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం డివిజన్ బిజెపి నాయకులు యోగేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్,మోర నర్సింహా రెడ్డి,మంజులవాణి, దీపిక జైన్, మంజుల మరియు ఇతర నాయకులు.

